దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
గురువారం , 19 - 3 -2026

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ .. ప్రిన్సిపాల్ ప్రశంసలు










**తొలి సమయం కొత్తగూడ 18 మార్చి 2026**

నిన్న రాత్రి వెలువడిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ పింగిలి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మా పాఠశాలకు చెందిన విద్యార్థిని పింగిలి ఆద్య రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించడం గర్వకారణమని, మరో విద్యార్థి పింగిలి అద్వైత్ 90వ ర్యాంక్ సాధించి జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి అర్హత పొందడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ విజయంతో పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగిందని, ఇందుకు కృషి చేసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గురువులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మా పాఠశాల విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తున్నామని ప్రిన్సిపాల్ పింగిలి శ్రీనివాస్ అన్నారు.

## 6 గ్యారంటీలను హామీలు మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం



**- బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్**

**తొలి సమయం నర్సింహులపేట మార్చి 18 :**

నరసింహులపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు సూరబోయిన సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మానుకోట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు రైతులకు బోనస్ చెల్లించకుండా రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు డోర్నకల్ నియోజకవర్గం పై ఎలాంటి అవగాహన లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు ఆయన బాధ్యత చేపట్టినప్పటి నుండి ఎలాంటి అభివృద్ధి కి డోర్నకల్ నియోజకవర్గం నోచుకోలేదన్నారు. ఏమైనా అభివృద్ధి చేసి ఉంటే అభివృద్ధి పనులపై శ్వేత పత్రం విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేస్తున్నామన్నారు. గత పాలకుల మాదిరిగానే స్థానిక ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నాడని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆయన విప్ పదవిని కాపాడుకునే ప్రయత్నంలో హైదరాబాద్ చుట్టు తిరుగుతున్నాడే తప్ప డోర్నకల్ నియోజకవర్గంలో పర్యటనలు చేయడం లేదు అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి గ్రామాల వారిగా పర్యటించి ప్రజల బాగోగులు తెలుసుకొని, అభివృద్ధికి తోడ్పడాలని సూచిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొన సాగుతున్న కాంగ్రెస్ పార్టీ పాలన ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తుంది అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కుంభం అశోక్ రెడ్డి, నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి, బీనపెల్లి రమేష్, మెరుగు యాకయ్య, ఎరగాని కుమారస్వామి, దొనకాని శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా విద్యుత్ శాఖ వారు ప్రజా బాట కార్యక్రమం



**తొలి సమయం నర్సింహులపేట మార్చి 18:**

ఈ రోజు మరిపెడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి నర్సింలపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో ఓవర్ లోడ్ మరియు లోవొల్టేజ్ సమస్య ఉన్న చోట సింగిల్ ఫేస్ ట్రాన్సపార్మర్స్ ను విద్యుత్ శాఖ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేయడమైనది. 1)జగ్గుతండా 2)గొపాతండా 3)నాగారం 4)కొత్తతండా 5)అమ్మరియాతండా 6)నరసింహం హుళపేట కాలనీ 7)పడమటిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్స్ ను విద్యుత్ శాఖ తొర్రూర్ డివిజనల్ ఇంజనీర్ శ్రీ బి. రవి మరియు స్థానిక గ్రామ సర్పంచ్ లు అజమీరా సత్తెమ్మ, భూక్యా సోని, అజ్మీరా రాజేందర్, పెద్ద మాములు యాకయ్య మరియు ఏడిఈ మరిపెడ ఎం శ్రీనివాస్ ఏఇ ఆర్. పాండు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డిఇ గారు మాట్లాడాతూ నాణ్యమైన విద్యుత్ వైర్లు పరికరాల ను భద్రతా సూత్రాలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదంలో బారిన పడకుండా విద్యుత్ని పొదుపుగా వాడుకోవాలని కోరడం జరిగింది. అదే విధంగా గ్రామంలో సర్వీస్ వైర్లు వేలాడకుండా పోలె నుంచి నేరుగా సర్వీస్ వైర్స్ తీసుకోవాలని మీటర్ బిగించు కోని విద్యుత్ ను వాడుకోవాలని చెప్పడం జరిగింది. వినియోగదారులు విద్యుత్ లైన్స్ లో గానీ ట్రాన్స్ఫార్మర్స్ దగ్గర కానీ ఏమైనా ఉంటే మరమ్మతులు ఉంటే విద్యుత్ శాఖ సిబ్బందితో చేపించుకోవాలని సొంతంగా ఎవరు మరమ్మతులు చేపట్టరాదని తెలిపారు అదే విధంగా విద్యుత్ వినియోగ దారులు ఏమైనా సమస్యలు/ ఫిర్యాదులు ఉంటే 1912 ని సంప్రదించాల్సిందిగా కోరారు.